జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శనివారం | 31 | మే | 2025 ◆ పేజీలు : 6



## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు సిపి సునీల్ దత్

- నకిలీ పత్తి విత్తనాల తయారీ కేంద్రంపై పోలీసు, వ్యవసాయ శాఖ అధికారుల సంయుక్తంగా దాడులు.
- మూడు వేర్వేరు కేసుల్లో 14 లక్షల విలువ చేసే 560 కేజీల నకిలీ విత్తనాలు పట్టివేత.
- తొమ్మిది మంది అరెస్ట్. రిమాండ్ కు తరలింపు. కొనసాగుతున్న విచారణ
- నకిలీ విత్తనాల కట్టడికి టాస్క్ ఫోర్స్ బృందాలు.
- మీడియా సమావేశంలో వివరాలు



వెల్లడించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్.

**ఖమ్మం మే30(ప్రజా జ్యోతి ప్రతినిధి):** కుటీర పరి శ్రమలాగా నకిలీ ప్రత్తి విత్తనములు తయారు చేస్తున్న

మిగతా 2 లో...





### పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు...

# నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి


**అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ**

- పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలి
- కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ అని, ఆలాంటి వారిని ఉపేక్షించేది లేదని, అడవిని నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం మంత్రి, ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులి గుండాల ప్రాజెక్టు వద్ద ఏకో టూరిజం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పరిశీలించారు. పర్యాటకుల రవాణా కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వన విహారి బస్సు ను మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు.అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ తో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, పులి గుండాల ప్రాజెక్టు చరిత్ర, పర్యాటక అభివృద్ధి పనుల పురోగతి ని మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాల క్రితం పులి గుండాల చుట్టు పక్కల గ్రామాలకు నీటి కరువు ఉండేదని, పులిగుండాల ప్రాజెక్టు నుండి ఇక్కడ ప్రజలు స్వయంగా కాలువ త్రవ్వుకొని చెరువులు నింపుకొని పంటలు పండించుకునే వారని పులిగుండాల ప్రాజెక్టునే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు జీవనాధారం అని తెలిపారు.ప్రకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడు కోవాలని అడవిని నరకటం అంటే దేశ ద్రోహం చేసిన దాని కంటే ఎక్కువ అని అడవి నరకొద్దు అన్నందుకే గతంలో రెండు సార్లు నేను ఓడిపోయానని, ఓడిపోయిన ఫర్వాలేదు కానీ అడవిని నరకొద్దని, నరికితే కఠిన చర్యలు తీసు కోవాలని అధికారులకు అదేశాలు ఇచ్చారు.టూరిజం ఉంటేనే దేశాలు అభివృద్ధి చెందుతాయని, పులి గుండాల ప్రాజెక్టు కు పక్క రాష్ట్రాల నుండి ప్రజలు వచ్చేలా చూసి ఏకో టూరిజంగా అభివృద్ధి చెందేలా చూసు కోవాలని తెలిపారు. పులి గుండాల ప్రాజెక్టును సెంటర్ పాయింట్ చేసి అభివృద్ధి చేస్తే

మిగతా 2 లో...



## ఖమ్మం మాత మేరీ మాత మహోత్సవం

**సహాయ మాత పండుగకు తరలిరండి**
**కోరిన కోరికలు తీర్చే తల్లిగా వెలసిన ఖమ్మం మాత**
**అద్భుతాల మాత మేరీ మాత పండుగ మహోత్సవం**

- రెవ. ఫాదర్ గొర్రె ముచ్చు సురేష్ కుమార్ పి ఐ ఎం ఇ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** శనివారం మేరీమాత మహోత్సవ పండుగ సందర్భంగా స్థానిక వైరా రోడ్డు లో గల ధన్య జాన్ జాన్ ముజుకొన్ చర్చి లో ఫాదర్ గొర్రెముచ్చు సురేష్ కుమార్ పి ఐ ఎం ఇ విచారణ గురువులు ఆధ్వర్యంలో ఖమ్మం మేరీ మాత మహోత్సవాలు సందర్భంగా దివ్యబలి పూజను ఖమ్మం మేత్రాసనులు మహా ఘనత శ్రీ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్ సమర్పిస్తున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని దేవుని ప్రార్థించ వలసినదిగా కొనియాడుతున్నారు. 1987 మే 31 ఖమ్మం మాత, వరాల మాత, అద్భుతాల మాతగా వెలసిన యేసుని తల్లి మరియమ్మ. ప్రపంచ దేశాలలో పూజింపబడే యేసుని తన గర్భంలో ధరించి జన్మనిచ్చిన తల్లి పండుగను మనము ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాము. మేరీ మాత వద్దకు వచ్చి తమ బాధలను, కోరికలను, భక్తులు కోరిన కోరికలను తీర్చిన మాత మేరీ మాత.అద్భుతాల మాతగా వరాల మాతగా ముజుకుని చర్చిలో వెలిసినందుకు ఆ ప్రాంత ప్రజలు ఎంతగానో ఆనందపడుతున్నారు. మరియ తల్లిని పూజించిన భక్తులు అద్భుతాలను, వరాలను పొందిన భక్తులు సాక్షులుగా నిలిచారు. కోరిన కోరికలు తీర్చే మరియ తల్లిని పూజించండి, అద్భుతాలను, వరాలను పొందండి.

## విపత్తు సమయంలో...
# ప్రణాళిక ప్రకారం పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 300 మంది వాలంటీర్లకు 12 రోజుల పాటు ఆపదమిత్ర శిక్షణ
- ప్రమాదాల సమాచారం అందించేందుకు కలెక్టరేట్ లో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్
- జిల్లా అధికారులు, ఆపద మిత్రలతో విపత్తుల నిర్వహణపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

2 లో...




## రాష్ట్రంలో సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్ : ఎమ్మెల్యే రాగమయి

- 70 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

**సత్తుపల్లి, మే30 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కులు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్ గా ఉన్నాయని సత్తుపల్లి శాసన సభ్యురాలు

మిగతా 2 లో...



## పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

పల్లెలబాయి గుట్ట వరకు టూరిజం కోసం వచ్చిన ప్రజలు నేరుగా భద్రాచలం వెళ్ళి రాములోరిని దర్శించుకోవచ్చని అన్నారు. పకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని ఫారెస్ట్ ను నరికారని తెలిస్తే ఆ భాద్యత ఫారెస్ట్ అధికారులదే అని మంత్రి హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పార్క్ ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని మన





సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ డి. భీమా నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్ ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)

డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం కొమ్మేపల్లి కాలనీలో రూ.. 70 లక్షల రూపాయలతో కాలనీవాసులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీవాసులు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ జెండాను ఆమె ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడిన కేవలం రెండు సంవత్సరాలు లోపల ఇన్ని సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని అన్నారు. గత ఏ ప్రభుత్వం పరిపాలనలో కూడా రెండు సంవత్సరాలు లోపు నిరుపేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు ఏ ప్రభుత్వం చేయలేదని ఈ ఘనత మొత్తం తెలంగాణ రాష్ట్రం మంత్రులకే దక్కిందని తెలియజేశారు. ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగరాలని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందాలని తెలియజేశారు. కాలనీవాసులకు



అనేక సమస్యలు ఉన్నాయని ఆ మెదృష్టి కి తీసుకెళ్లగా సింగరేణి అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరించి మీకు ఏ ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం శాలెం రాజు, పిఓ ప్రహ్లాద, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కృష్ణారావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, దూదిపాల రాంబాబు, నాగుల మీరా,రఫీ, యూనిస్, వంగరి రాకేష్, కాలనీవాసులు కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేయాలి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేస్తే ప్రజల ప్రాణ, విలువైన, ముఖ్యమైన పత్రాలు నష్టపోకుండా నివారించవచ్చని, ఎప్పుడూ కూడా ఆలోచనతో ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆపద మిత్రలకు విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ మొదటి తారీఖు వరకు వచ్చిన వరదల కారణంగా నగరం ఆపదలో చిక్కుకుందని, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అద్భుతంగా పని చేయడంతో అతి తక్కువ ప్రాణ నష్టంతో బయటపడి, 15 రోజుల వ్యవధిలో సాధారణ పరిస్థితులను పున:రుద్ధరించగలిగామని తెలిపారు.మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ప్రస్తుతం ట్రాక్ చేస్తున్నామని, వరదల సమయంలో గ్రామం నుంచి జిల్లా వరకు వివిధ స్థాయిలలో వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం అందిస్తామని అన్నారు. రాబోయే బుధవారం మండల స్థాయిలో ఆపదమిత్రల పరిచయ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ప్రమాదాల సమాచారం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 1077 కు అందిన వెంటనే కంట్రోల్ రూమ్ నుంచి విపత్కర పరిస్థితులపై సంబంధిత ప్రాంతాలకు సమాచారం అందుతుందని, అక్కడ రెస్క్యూ బృందాలతో పాటు ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు వెళ్లి విపత్తు నిర్వహణలో విధులు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు.ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు.ప్రమాదాల పట్ల ప్రజలలో ఉన్న నిర్లక్ష్యవైఖరి తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో అధికారులు హెచ్చరించి నప్పటికీ ఇండ్లు ఖాళీ చేయకుండా ఉండటం వల్ల కొంత మేర ఇబ్బందులు ఏర్పడ్డాయని, రాబోయే రోజులలో ఇటువంటి ప్రమాదాలు, ఇబ్బందులు కాకుండా చూడాలని అన్నారు.ఆపద మిత్రలు ప్రజలతో భాగస్వామ్యం కావాలని అన్నారు. విపత్తు వచ్చే ప్రాంతాల్లోని ఇండ్లకు జిప్ లాక్ బ్యాగులు ముందస్తుగానే పంపిణీ చేయాలని, ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు వాటిలో పెట్టి ప్రజలు రెడీగా ఉండాలని, ప్రభుత్వం నుంచి అలర్ట్ రాగానే ఖాళీ చేసేలా సిద్ధం చేయాలని అన్నారు.ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందస్తుగానే గుర్తిస్తున్నామని, రిలీఫ్ సెంటర్ లలో బాత్రూం మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టామని, ప్రతి గ్రామంలో రిలీఫ్ సెంటర్ ఎక్కడ ఉంటుందో ఆపద మిత్రలకు అవగాహన ఉండాలని అన్నారు.ప్రమాదం వచ్చినప్పుడు సైనికులు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజలను కాపాడ్తారని, అదే విధంగా ధైర్యంగా ప్రజలను రక్షించేందుకు ముందుకు వచ్చిన ఆపద మిత్రలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆపద మిత్రలకు అవసరమైన సేఫ్టీ జాకెట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడతామని తెలిపారు. విపత్తు సమయంలో ఇతరులను కాపాడే ప్రయత్నం ప్రణాళిక బద్ధంగా చేయాలని, విపత్తు సమయంలో ప్రజలలో గాబరా తగ్గించాలని, ముందుగా వారితో పరిచయం ఉంటేనే ఇది సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.ఆపద మిత్రలు మండలం పరిధిలోని తహసిల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్, ఇతర మండల అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు హెడ్ క్వార్టర్ లో ఉండేలా ఆదేశాలు జారీ చేశామని, నీటి వనరులు, పెద్ద చెరువుల సమీపంలో ఉన్న గ్రామాల్లో ముందుగా బోట్ లు, తెప్పలు అందుబాటులో పెట్టాలని అన్నారు.ఆపద మిత్రలకు శిక్షణ అందించిన ట్రైయినర్స్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో 3 బ్యాచ్ లలో 12 రోజుల పాటు 300 మంది వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ అందించామని, వీరికి ఇన్సూరెన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆపద మిత్ర శిక్షణ క్రింద వాలంటీర్లకు అగ్ని మాపక శాఖ, సింగరేణి, నీటిపారుదల, వివిధ శాఖల క్రింద రిసోర్స్ పర్సన్స్ తో శిక్షణ అందించామని తెలిపారు.12 రోజుల్లో 300 మంది వాలంటీర్లకు 10 రోజుల పాటు తరగతి గదులలో, 2 రోజుల పాటు గ్రామానికి తీసుకుని వెళ్లి క్షేత్రస్థాయి ఎక్కడి నుంచి వరద వస్తుంది, ఏ ప్రాంతాలు ఎక్కువ ప్రభావం చెందుతాయి, వృద్ధులు, పిల్లలు ఎక్కడ ఉన్నారు వంటి పలు అంశాలతో శిక్షణ అందించామని, అదే విధంగా గ్రామ మ్యాప్ తయారు చేశామని అన్నారు.విపత్తు సమయంలో ప్రమాదం జరిగే ప్రాంతాల వివరాలు ఆపద మిత్రలు తెలియజేస్తే అక్కడ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో విద్యుత్ తీగలు తెగి పడే ప్రమాదం ఉన్నందున రెస్క్యూ జరిగే ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని అన్నారు.అనంతరం ఆపద మిత్రలు 12 రోజులపాటు తమకు అందించిన శిక్షణ వివరాలు, గత ఏడాది వచ్చిన వరదల సమయంలో ఎదుర్కొన్న పరిస్థితుల వివరాలను కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా ఆపద మిత్రలకు కలెక్టర్ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు సిపి సునీల్ దత్

(మొదటి పేజీ తరువాయి...)

స్థావరంపై పోలీసులు దాడి మూడు వేర్వేరు కేసుల్లో 14 లక్షల విలువ చేసే 560 కేజీల నకిలీ విత్తనాలు పట్టుకున్నారని, 9 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు విచారణ కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు ముఖ్యంగా రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటించాలని, తక్కువ ధరలకు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి మోస పోవద్దని అన్నారు.కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల బుధవారం ఉదయం ఏన్కూర్ పోలీస్ మరియు వ్యవసాయ అధికారుల ఉమ్మడి తనిఖీలలో భాగంగా ఏనుకూరు గ్రామానికి చెందిన గాజుల నరసింహారావు వయసు 49 సంవత్సరాలు అనే వ్యక్తి కొద్దిమంది రైతులకు అనుమతిలేని పత్తి విత్తనాలను అమ్ముతున్నాడని సమాచారం మేరకు,తనిఖీ నిర్వహించగా అతని వద్ద 450 గ్రాములు బరువు గల అడ్వాన్స్ 555 పేర్లతో ఉమ్మడి పత్తి విత్తనాల ప్యాకెట్లు దొరకగా సీజ్ చేయడం జరిగింది. ఎస్సై కల్లూరు డి.హరిత కల్లూరు పోలీస్ సిబ్బందితో ఒక టీం ఏర్పాటు చేసి, విచారణ చేయగా ఇట్టి పత్తి విత్తనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మైలవరం మండలానికి చెందిన చంద్రు గూడెం గ్రామానికి చెందిన శాలివాహన అనే వ్యక్తి వద్ద నుండి కిలో 450 గ్రాముల ప్యాకెట్లను 400 రూపాయలకు కొనుక్కొచ్చి ఇక్కడ 1,200 రూపాయలకు అమ్ముతున్నాడని విచారణలో వెలుగులోనికి వచ్చింది. ఇట్టి విషయం పైన గౌరవ సిపి ఖమ్మం ఆదేశం ప్రకారం ఎస్సై ఆధ్వర్యంలో ఒక టీం ఏర్పాటు చేసి మైలవరం మండలం చంద్రు గూడెం గ్రామానికి చెందిన శాలివాహన సన్నాఫ్ ఎల్లయ్య ఆర్.ఓ చంద్రు గూడెం ఇంటి వద్ద ఒక కుటీర పరిశ్రమలాగా నకిలీ పత్తి విత్తనాలు తయారు చేస్తున్నట్టుగా గుర్తించడం జరిగింది. అతను కర్ణాటక నుండి ప్రతి విత్తనాలు మరియు వాటిని ట్యాగ్ చేయడానికి ప్రింటెడ్ అడ్వాన్స్ 555 నెంబర్ గల కవర్ తో ఉన్న ప్యాకెట్స్ తో తీసుకొచ్చి తన ఇంటి వద్ద విత్తనాలను రైజోబెల్ మిశ్రమాన్ని కలిపి ఆరబెట్టి ఇట్టిపత్తి విత్తనాలను ప్యాకెట్లలో నింపి సీల్ చేసి, గాజుల నరసింహారావు మరి కొంతమంది ఏజెంట్లు ద్వారా రైతులకు అధిక దిగుబడి వస్తుందని అలాగే కలుపమందు వలన ఇబ్బంది ఉండదని,నమ్మించి ఒక్కొక్క ప్యాకెట్ 1,200 రూపాయలకు రైతులకు అమ్ముతున్నాడని తెలిసింది. అతని ఇంటి వద్ద నుండి ఒక క్వింటా రైజోబెల్ మిశ్రమం కలిపి పెట్టి,ప్యాక్ చేయని పత్తి విత్తనాలు, 450గ్రాములు బరువు కలిగి అరుణోదయ లేబల్ తో ఉన్న (272) పత్తి విత్తన ప్యాకెట్లను అలాగే ప్యాకెట్ సీల్ చేయడానికి వాడే (2) మిషన్లు, ఒక వేయింగ్ మిషన్, ప్రత్తి విత్తనములు అరుణోదయ లేబల్ తో ఉన్న సుమారు (400) ఖాళీ పాక్కెట్లు మరియు రెండు లీటర్ల రైజోబెన్ మిశ్రమమును సీజ్ చేసినారు.మరో కేసులో తేదీ ఈనెల 27న ఉదయం ఏన్కూరు పోలీస్ మరియు మండల వ్యవసాయ అధికారులు సంయుక్తంగా రేపల్లెవాడ గ్రామ శివారున నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని సమాచారం మేరకు వెనిగండ్ల శ్రీహర్రావు అనే వ్యక్తి యొక్క వ్యవసాయ భూమిలో తనిఖీలు నిర్వహించగా అక్కడ (210) ఒక కేజీ ప్యాకెట్లలో ఉన్న నకిలీ పత్తి విత్తనాలను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగినది. తదుపరి వెనిగండ్ల శ్రీధర్ రావు ఇచ్చిన సమాచారం మేరకు అతని అనుచరుడైన ఇమ్మినేని కిషోర్, ఏన్కూరు కు చెందిన వ్యక్తిగా ఇంటి వద్ద తనిఖీ చేయగా సుమారు 120 కిలోల పత్తి విత్తనాలు లభించినాయి. అలాగే పత్తి విత్తనాలు తయారు చేయడానికి ఉపయోగిస్తున్న రైజోబిన్ కెమికల్ మరియు వేయింగ్ మిషన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. వెనిగండ్ల శ్రీహర్రావు గత కొంతకాలంగా బాపట్ల జిల్లాలో ఉన్న తన బంధువైన లక్ష్మీనారాయణ ద్వారా కిలో 800/- రూపాయాలకి నకిలీ మరియు ఎటువంటి అనుమతి లేని విత్తనాలు తెప్పిస్తూ ఏనుకూరు మండల రైతులకు అధిక దిగుబడి వస్తున్న వంగడాలని నమ్మించి కిలో రూ 2,600/- రూపాయలకు అమ్మేచు లాభాలు గడిస్తున్నాడని విచారణలో తెలిసినది. ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో ఎస్సై ఏన్కూరు వచ్చిన సమాచారం మేరకు ఏన్కూరు గ్రామంలో పోలేటి కోటేశ్వరరావు ఇంటి వద్ద తనిఖీ చేయగా అతని వద్ద నకిలీ ప్రతి విత్తనాల ప్యాకెట్ (20) ప్యాకెట్లు లభ్యమైనది. అతనిని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలి జిల్లా నుండి తీసుకొచ్చి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రత్తి విత్తనాలను అమ్ముతున్నాడని తెలిసింది.నిందుతులు గ్యాంగ్ ఏ..1 వెనిగండ్ల శ్రీహరి రావు తండ్రి: సంజీవరావు, 60 సం, కమ్మ, వ్యాపారం,హిమం నగర్ . ఏ 2 ఉమ్మనేని నరేష్, వయస్సు 39 సం , ఏనుకూరు . ఏ 3 అన్నెం లక్ష్మీ నారాయణ 60సం, భీమవరం గ్రామం, ఇంకొల్లు మండలం ఏ 4:-గూగులోతు గోపి 40 సం, హిమం నగర్ ఏ 5:- వరదబోయిన రమేష్, రేపల్లెవాడ ఏ 6: తాంబళ్ళ నవీన్ రేపల్లెవాడ ఏ 7: దొంతబోయిన రమేష్ రేపల్లెవాడ 330 ప్యాకెట్లు కేజీ ఒక పత్తి విత్తనాలు,రెండు లీటర్లు రైజోబిన్ కెమికల్స్, తూనికల మిషన్, ఏ 1గాజుల నరసింహారావు 49 సం ఏనుకూరు, ఏ 2:చర్లపల్లి శాలివాహన 45 సం, చంద్ర గూడెం, మైలవరం మండలం, ఒక క్వింటా లూజ్ పత్తి విత్తనాలు, 270 ప్యాకెట్లు కాటన్ సీడ్స్ లేబుల్ అరుణోదయ 555, ఒక లీటరు రైసోబిన్ కెమికల్,వేయింగ్ మిషన్, ఎలక్ట్రిక్ సీలింగ్ మిషన్,400 కాళీ కవర్లు, అరుణోదయ లేబుల్ తో 555, మరొక గ్యాంగ్ నుండి పోలేటి కోటేశ్వరరావు 36సం, ఏనుకూరు గ్రామము, వెనిగండ్ల రవి, 45 సం, ఇంకొల్లు మండలం, బాపట్ల జిల్లా. సీజ్ చేసిన మెటీరియల్ 20 ప్యాకెట్ల పల్లవి కాటన్ విత్తనాలు, సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు .సమావేశం లో కల్లూరు ఏసీపీ రఘు, సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం, ఎస్సై రఫి, ఎస్సై హరిత పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై ఉద్యమిద్దాం

- పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీల వాగ్దానం అమలు చేయాలి రైతు కూలీలకు 12 వేల రూపాయలు మంజూరు చేయాలి. నున్న నాగేశ్వరరావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి శ్రామిక కూలి మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పాటు ఇవ్వాలి. బుగ్గ వీటి సరళ మహిళా సంఘం రాష్ట్ర నాయకులు.ఉపాధి ఆమె పనులు సంవత్సరానికి 200 రోజులు కల్పించాలి. రోజు కూలి 600 ఇవ్వాలి. బొంతు రాంబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి

కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలో వచ్చిన నాటి నుండి వ్యవసాయ కార్మికులకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి కేటాయించవలసిన నిధులను కేటాయించకుండా తగ్గిస్తూ 2025 సంవత్సరానికి గాను కేవలం 69 వేల కోట్లు కేటాయించటం వలన పది దినాలు తగ్గిపోయి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారు ఉపాధి హామీ పనుల పరిరక్షణకై చట్టంలో సమగ్రంగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ముట్టడి కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది ఈ సభలో పొన్న వెంకటేశ్వరరావు నున్న నాగేశ్వరరావు బుగవీటి సరళ బొంతు రాంబాబు మాట్లాడుతూ రైతు

కూలీలకు ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ వ్యవసాయ కూలీలకు సమగ్ర అభివృద్ధికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టమును సమర్థవంతంగా అమలు చేయాలని కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్ల రూపాయల కేటాయించాలని సంవత్సరానికి ₹200 రోజులు పని దినాలు కల్పించాలని రోజు కూలి ఆరు రోజులు ఇవ్వాలని ప్రభుత్వాని కోరారు. మరోవైపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ కార్పోరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్తూ ప్రైవేటుగాన చేస్తున్నారని కీలక రంగ పరిశ్రమలను ప్రైవేటు యాజమాన్యానికి అప్పజెప్తూ లక్షల కోట్ల రూపాయలు కారు చౌకగా ప్రభుత్వ సంస్థలను అమ్మేస్తున్నారని ప్రభుత్వానికి కట్టవలసిన కార్పోరేట్ సంస్థల బకాయిలను 16 లక్షల కోట్లు రద్దు చేయటం ప్రధాని మోడీ తప్పుడు విధానం అని అన్నారు దేశంలో నిరుద్యోగం దరిద్రం పేదరికం పెరుగుతున్న సమయంలో దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించవలసిన ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ బడ్జెట్ నుండి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాల్సింది పోయి వాటిని కుదిస్తూ రావటం విచారకరమని అన్నారు మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన ఆరు గ్యారెంటీ వాగ్దానాలు అమలు చేయాలని వ్యవసాయ కూలీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రతి రైతు కూలీకి ఏ షరతు లేకుండా సంవత్సరానికి 12,000 రూపాయలు అందిస్తామన్న వాగ్దానం అమలు చేయాలని 150 రోజులు పని కల్పిస్తామని రోజు కూలి 400 ఇస్తానని చేసిన వాగ్దానం అమలు చేయాలని ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని స్థలం లేని ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు సభ అనంతరం వేలాది మందితో ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వేసా కూలీల డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు విడుదల చేయడానికి కృషి చేస్తానని ఉపాధి పని ప్రదేశాలలో టెంట్లు మంచినీటి సౌకర్యం కల్పిస్తామని మిగతా పై సమస్యలను ప్రభుత్వ దృష్టికి పంపిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు తాళ్లపల్లి కృష్ణ వత్సవాయి జానకి రాములు కొండెబోయిన నాగే

శ్వరరావు పొన్నగంటి సంగయ్య కె.వి.రెడ్డి ప్రతాపనేని వెంకటేశ్వరరావు జాజిరి శ్రీనివాసరావు తన్నీరు కృష్ణార్జునురావు నాంద్ర ప్రసాద్ బంధం రాజ్యం వడ్లమూడి నాగేశ్వరరావు రైతు సంఘం నాయకులు సుదర్శన్ రెడ్డి. రాజు. ఎస్ కే మీరా గొడవర్తి నాగేశ్వరరావు బిక్కసారి గంగాధర్ రామలింగేశ్వరరావు కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీనివాస్ ఐద్వా జిల్లా

అధ్యక్షులు మెరుగు రమణ సిఐటియు జిల్లా నాయకులు ఎస్ నవీన్ రెడ్డి భూక్య శ్రీనివాసరావు దొంగల తిరుపతిరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల భద్రయ్య తాలూరి వెంకటేశ్వరరావు అంగిరేకుల నరసయ్య పడిగల నాగేశ్వరరావు షేక్ ఇమామ్ తిరపయ్య బంధం శ్రీనివాసరావు బాదావత్ శీను కారేపల్లి రవి ఇటుకల లెనిన్ గుమ్మా నరసింహారావు తల్లాడ నాగేశ్వరరావు గాయం తిరుపతిరావు మహిళ కూలి నాయకులు మంగమ్మ .అరుణ సక్కుబాయి అమరావతి. మచ్చ మనీ. వృత్తి సంఘాల నాయకులు బోడబట్ల సుదర్శన్ బట్టు పురుషోత్తం గాలి అంజయ్య కర్ణాకర్ సత్తెనపల్లి శ్రీను పగడాల నాగేశ్వరరావు గోవిందు. రంగు హనుమంతచారి సారంగి పాపారావు ఎస్.కె ఇమామ్ బాణాల శ్రీను.వైరా సుధాకర్. అర్బన్ ఉపేందర్. కుటుంబరావు గద్దల జనార్ధన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వాదంకు నివాళులర్పించిన కె.వి.కృష్ణారావు

**తల్లాడ, మే 30 (ప్రజా జ్యోతి ) :**తెలంగాణ తొలి ఉద్యమకారుడు, ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన నారపోగు ఆశీర్వాదం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.వి కృష్ణారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాల చైర్మన్ పసుపులేటి నాసరయ్య హాజరై ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలు గురించి వారు కొనియాడారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఉద్యమకారుల వైరా నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ మాదినేని సత్యనారాయణ, వైరా టౌన్ వైస్ ప్రెసిడెంట్ పోశం శ్యామ్ కుమార్, శ్రావణ్, తల్లాడ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు రావుల గోపి గౌడ్, ఉద్యమకారులు రవి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## దేవాలయ భూములు పెరిగిన కౌలు వేలం



**నేలకొండపల్లి, మే 30 ప్రజా జ్యోతి :**మండల కేంద్రంలోని శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం కు చెందిన భూముల కౌలు వేలం పాటలో ఈ ఏడాది కౌలు పెరిగింది. సర్వే నెంబర్ 60, 62 లోని 3.29 ఎకరాల భూమి కి సంబంధించి శుక్రవారం దేవాలయంలో వేలం పాటు కౌలు నిర్వహించారు. కాగా గతేడాది రూ.30 వేల కు పాటలో కైవసం చేసుకున్నారు. ఈ ఏడాది నిర్వహించిన పాటలో రెట్టింపు పెరిగింది. రూ.67 వేల కు కౌలు లో సాధించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఈవో కాముని శ్రీకాంత్, దేవాదాయ శాఖ పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు. ఆలయ పూజారి శివయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.నేడు రాజగోపాలస్వామి దేవాలయం భూమలు కౌలు వేలం మండల కేంద్రం లోని రాజగోపాలస్వామి దేవాలయం కు చెందిన –నేలకొండపల్లి, బోదులబండ లో ఉన్న భూముల కౌలు వేలం మండల కేంద్రం లోని రాజగోపాలస్వామి దేవాలయం కు చెందిన నేలకొండపల్లి, బోదులబండ లో ఉన్న భూముల కౌలు వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో శ్రీకాంత్ తెలిపారు. ఆసక్తి గల రైతులు వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

## కేబుల్ టీవీ ఇంటర్నెట్ వైర్ల వ్యాపార దారులతో సమావేశం

- విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తు శ్రీనివాసాచారి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో విద్యుత్ స్తంభాలు కరెంటు పోల్స్ పైన వైర్లు లాగినటువంటి కేబుల్ టీవీ ఆపరేటర్స్, ఇంటర్నెట్ వ్యాపార స్తులతో శుక్రవారం ఖమ్మం జిల్లా విద్యుత్ అధికారి ఇనుగుర్తి శ్రీనివాస చారి సమావేశం నిర్వహించారు.కేబుల్ టీవీ వైర్లు వివిధ కంపెనీల ఇంటర్నెట్ వైర్లు విద్యుత్ స్తంభాలపై అస్తవ్యస్తంగా తగిలించడం వల్ల విద్యుత్ రిపేరు సిబ్బందికి ఇబ్బంది కలుగజేయుచున్నాయి. ఒక్కోసారి పోల్స్ పైన ఎక్కుటకు కూడా వీలుపడడం లేదు. కొన్ని రోడ్లలో వైర్లు క్రిందికి వేలాడుతూ ఉండటం వలన అక్కడ సాధారణ పౌరులు తిరుగుతున్నప్పుడు తట్టుకొని ప్రమాదానికి గురి చేస్తున్నాయి. కేబుల్ టీవీ వైర్లు కరెంటు వైర్లకు తగిలినప్పుడు వీటి ద్వారా విద్యుత్ ప్రసరించి ఇళ్లలో వినియోగదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు.వాస్తవానికి, విద్యుత్ స్తంభాలు కేవలం విద్యుత్ సరఫరా కు మాత్రమే నిర్దేశించినవి, కేబుల్ టీవీ లేదా ఇంటర్నెట్ ఆపరేటర్స్ ప్రత్యేకంగా స్తంభాలు స్థాపించుకొని వైర్లు లాగించాలి. రిలయన్స్ వారు ఈ విధానాన్ని పాటిస్తున్నారు. వివిధ కారణాలతో అనేక కేబుల్ టీవీ , ఇంటర్నెట్ వ్యాపారులు విద్యుత్తు స్తంభాలను ఎంచుకొని వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో విద్యుత్ శాఖ సంబంధించిన ఆపరేటర్స్ కు నెలకు పోలుకు 20 రూపాయలు చొప్పున పెనాల్టీ విధించుచున్నది. మరియు ఇట్టి ఆపరేటర్లు కి సంబంధించిన వైర్లను ఒక క్రమ పద్ధతిలో కట్టి వేలాడకుండా విద్యుత్ వైర్ల నుంచి సరైన దూరం పాటించి ప్రమాదరహితముగా ఉంచుకోవాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేస్తుంది. క్షేత్రస్థాయిలో కరెంటు లైన్ మెన్ సంబంధిత కేబుల్ వినియోగదారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని నిర్ణయించిన నైనది.ఇట్టి విషయంలో కేబుల్ టీవీ మరియు ఇంటర్నెట్ వ్యాపారులు సమస్యను గుర్తించి విద్యుత్ శాఖతో సహకరించాల్సిందిగా కోరనైనది.ఈ సమావేశంలో ఖమ్మం విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి చారి గారు, ఖమ్మం డిఇ నంబూరి రామారావు, ఖమ్మం టౌన్ వన్ ఏడిఈ సిహెచ్ నాగార్జున, ఖమ్మం టౌన్ టు ఏడిఈ యాదగిరి టౌన్ ఏఈలు అదేవిధంగా కేబుల్ మరియు ఇంటర్నెట్ కు సంబంధించిన, హై రేంజ్ బ్రాండ్ బ్రాండ్ నుండి వెంకన్న మరియు సందీప్ రెడ్డి, వెలాసిటీ ఇంటర్నెట్ నుండి వీరస్వామి రామకృష్ణారెడ్డి, ఫైబర్ సిటీ నుండి శ్రీధర్, బ్రైట్ వే కేబుల్ నుండి శ్రీనాథ్, సిటీ కేబుల్ నుండి రాఘవ ఇతర కేబుల్ ఆపరేటర్లు మరియు ఇంటర్నెట్ కు సంబంధించిన తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులను కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 42 డివిజన్లోని లబ్ధిదారులకు డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి నేరుగా చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి నరేష్,రాంబాబు,రమేష్, రమాదేవి, విజయలక్ష్మి, సమీనా తదితరులు పాల్గొన్నారు.

## 12 మంది మైనర్ డ్రైవర్లకు జరిమానా విధించిన న్యాయస్థానం

- ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక వాహనాలు నడిపిన 12 మంది మైనర్లకు ఒక్కొక్కరికి రెండు వందల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా బి. రజిని (మొదటి అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (Juvenile justice board ) న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. కావున మైనర్ డ్రైవింగ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు.మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని.. పట్టుపడితే శిక్షలు తప్పవని సూచించారు.

## చెరువు బజార్ రోడ్డు వెడల్పులు మార్కింగ్ ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని చెరువు బజార్ రోడ్డును 60 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. నగరంలోని వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, నగరపాలక సంస్థ నగరంలో ట్రాఫిక్ సమస్యలను తక్కువ చేసే దిశగా ఈ నిర్ణయాన్ని తీసుకుంది.ఈ మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఈరోజు చెరువు బజార్ రోడ్డులో విస్తరణ పనులకు సంబంధించి మార్కింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ రోడ్ విస్తరణ పనుల ద్వారా వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం కానుండగా, ట్రాఫిక్ సమస్యలు భారీగా తగ్గే అవకాశం ఉంది.నగర అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ఈ చర్యలతో ఖమ్మం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి తెలిపారు.

## మునిగేపల్లిలో అలరించిన మిస్సెస్ ఇండియా ఫర్హా, ఫీడ్ ఇండియా

- ఫౌండేషన్ ద్వారా శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

**పాలేరు మే 30 ప్రజా జ్యోతి** వరల్డ్ మెనిస్ట్రియల్ హైజీన్ డే సందర్భంగా కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో ఫీడ్ ఇండియా ఫౌండేషన్ తరుపున ఫీడ్ ఇండియా ఫౌండేషన్ ఫౌండర్ మరియు మిస్సెస్ ఇండియా మహమ్మద్ ఫర్హా గ్రామంలోని 150 మంది మహిళలకు శానిటర్ ప్యాడ్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ నెలసరి సమయంలో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అందరికీ అదే లేదా తెలియజేయడం జరిగింది.అదే విధంగా మహిళలకు ప్రధానంగా సర్వేకల్ క్యాన్సర్ రావడానికి కారణాలు తెలియచేసి ఆ క్యాన్సర్ రాకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అందరికీ అర్థం అయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో కోసూరి పద్మ,ముక్కా సుభాషిణి,వార్డు మెంబర్ రామా అచ్చమ్మ,ఐకెపి గ్రామ అధ్యక్షురాలు సిరిపురపు మరియమ్మ,గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ సైదులు గ్రామ మహిళలు పాల్గొన్నారు.






# టిజెఎఫ్ రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

- తెలంగాణ కోసం పోరాడిన ప్రతి జర్నలిస్ట్ ఆహ్వానితులే
- టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001, మే 31న అల్లం నారాయణ సారథ్యంలో 'తెలంగాణ జర్నలిస్టుల ఫోరం'గా ఏర్పడి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని 2001 నుండి 2014 వరకు అనేక పోలీస్ కేసులు, లాఠీ దెబ్బలు, జైలు పాలైనప్పటికీ పోరాటం ఆపకుండా తెలంగాణను సాదించుకున్నాం అన్నారు.తెలంగాణ సాధించుకున్న జర్నలిస్టు సంఘంగా టీజేఎఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో హైదరాబాదులో శనివారం జరిగే టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి జర్నలిస్టులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆది నారాయణ, చిర్రా రవి పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీజేఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్న జర్నలిస్టు సంఘంగా టీజేఎఫ్ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. టిజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్ గా అల్లం నారాయణ సారధ్యంలో తెలంగాణ జర్నలిస్టులకు నలభై కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, మరణించిన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం, భార్యలకు పెన్షన్, చదువుకునే పిల్లలకు ఆర్థిక సాయం ఇలా జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. అనంతరం జర్నలిస్టులు రజతోత్సవ సభలను జయప్రదం చేయాలని ఖమ్మం పట్టణంలో ప్రెస్ క్లబ్ నుండి పాత బస్టాండ్, జడ్పీ సెంటర్, బైపాస్ రోడ్డు, డిఆర్డీఏ, బస్ డిపో మీదుగా మయూరి సెంటర్లోని అమరవీరుల స్థూపం వరకు ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. 2025 మే 31 న హైదరాబాద్ లో జరిగే రజతోత్సవ వేడుకలకు ఖమ్మం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నుండి ఉదయం 6 గంటలకు బస్సులు బయలుదేరును. జర్నలిస్టులు సమయపాలన పాటించి రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, జిల్లా నాయకులు విజేత, మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్, అమరవరపు కోటేశ్వరరావు, కాపర్తి నరేందర్, టీఎస్ చక్రవర్తి, శ్రీధర్ శర్మ, తిరుపతిరావు, ఉత్కంఠం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, పాశం వెంకటేశ్వర్లు, హుస్సేన్, కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, మూల జీవన్ రెడ్డి, మోహన్, కిరణ్, సాయి, ఏబీఎన్ సాయి, పానకాలరావు, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్, వెంకట కృష్ణారావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, సునీల్, యాదగిరి, గిరి, వెంపటి నాయుడు, పెంటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి బత్తుల సోమయ్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ లో పాలన అధికారి అరుణ కుమారి కి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య అధ్విరంలో 150 మంది ఉద్యమకారులు మెమోరాండం ఇవ్వడం జరిగింద. ఈ సందర్భంగా బత్తుల సోమయ్య మాట్లాడుతూ, పది సంవత్సరాల బి.ఆర్.యస్ పాలన లో ఉద్యమకారుల ఆశలను అడియాశలు చేసిందని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఋణం తీర్చుకోవాలని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బత్తుల సోమయ్య అన్నారు.ఉద్యమకారుల సమస్యలను మొమోరాండం రూపంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు నేరవేర్చుతారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారం అప్పగించామన్నారు. ఆనాటి నుండి హామీలు అమలు చేస్తారని కొండత ఆశతో ఎదురుచూస్తూన్నామని, కే.సి.ఆర్ కుటుంబం ఉపయోగం లేని ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యమకారులను విస్మరించారన్నారు. మీరూ ఆ బాటలోనే నడవద్దని, తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న.ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు కొయ్య వెంకటనారాయణ పాలకుర్తి కృష్ణ , ఎస్ కే ఫక్రుద్దీన్, జిల్లా అధ్యక్షులు అంబల రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగిడి బిక్షం, జిల్లా నాయకులు అయితే గాని జనార్ధన్, తేలూరి వెంకటేశ్వర్లు, తునుగు పాటి చారి, ఎస్కే ఆఫ్జల్, జూని అశోక్ సింగ్, ఉల్లోజు వెంకన్న, ఉల్లంగి పద్మ, కుక్క సత్యం, బొల్లి కొండ పాపయ్య, ఒత్య రాజేష్ నాయక్, బోయినపల్లి రామాంజనేయులు, కుర్రి ముత్తయ్య ,వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, ఎల్లు రామ స్వామి, జంపని అంజయ్య, కాలింగ్ గురవయ్య, కల్వకుంట్ల లత, తుడుం వీరబా బు, కూరపాటి కృష్ణమూర్తి, తాప్సీ లింగయ్య,శేఖర్, గజ్జల ఎల్లయ్య, బండి వెంకన్న, చెరుకూరి శ్రీలక్ష్మి, పెద్దపాక విజయ్, పుల్లూరి చంద్రకళ, జొన్నాడ సింధు, బత్తుల సుమతి, గుడ్ల సావిత్రి, సీతారత్నం ,అరుణ, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## జిల్లాలో లక్ష మందికి కంటి పరీక్షలు చేయించడమే లక్ష్యం

- లయనిజం అంటే సేవ
- లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మదనమోహన్ రేపాల

**కల్లూరు మే 30(ప్రజా జ్యోతి):** లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో సర్వీస్ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో లక్ష మందికి కంటి చూపు పరీక్షలు చేయించడం,ఒక లక్ష మందికి షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు చేపించడం,అవసరమైన మూడు లక్షల మందికి ఆహారాన్ని అందించడం 2025-26 సంవత్సరంలో లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మదనమోహన్ రేపాల అన్నారు.శుక్రవారం కల్లూరులో ప్రైవేట్ రెస్టారెంట్ నందు జిల్లా 320ఇ రీజియన్ 6 చైర్ పర్సన్(డిప్యూటీ గవర్నర్)చలువాది.నగేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన పి ఎస్ టి, స్కూలింగ్ వర్క్ షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.జిల్లాలో నూతనంగా ఏర్పాటైన పిఎస్టి సభ్యులకు యొక్క అధికారాలు,బాధ్యతలు, విధులను గురించి వివరించడం జరిగిందని సంవత్సరంలో జిల్లా అన్ని రంగాలలో ఒక మల్టిపుల్ ఇంటర్నేషనల్ లో ముందుండే విధంగా పట్టుదలకు సేవా కార్యక్రమాలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన వివరించారు.ఎక్కువ క్లబ్బుల స్థాపన,మెంబర్షిప్ పెంచడం,సర్వీస్ పాయింట్ జిల్లాలో సేకరించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.లయనిజం అంటేనే సేవా అని సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనే విధంగా కృషి చేయాలి అన్నారు.జిల్లా ఎలెక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాల వివాహ వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గవర్నర్లు,కేబినెట్ , ఆఫీసర్స్,జోన్ చైర్పర్సన్ ,జిల్లాలో నూతనంగా ఎన్నికైన సభ్యులు దమ్మపేట లయన్స్ క్లబ్,సత్తుపల్లి లయన్స్ క్లబ్,వియ్యంబంజర లయన్స్ క్లబ్ వైరా,తల్లాడ, బోనకల్, ఖమ్మం,నల్గొండ, అశ్వారావుపేట,సూర్యాపేట లయన్స్ క్లబ్బులు క్లబ్ ఆఫీసర్స్ కల్లూరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కొప్పరపు.నరసింహారావు,ఇందోజు రమేష్,కిన్నెర ఆనందరావు దారా శ్రీనివాస్ గారు,దారా సురేష్,రాయల మురళీధర్ రావు, రాయల సత్యనారాయణ,దోసపాటి బ్రదర్,నాగుబండి శ్రీనివాసరావు,గుర్రం శ్రీనివాసరావు ప్పులనాయుడు,చుండూరు.శ్రీనివాసరావు,పెనుగొండ.ఉపేందర్ తదితర లయన్స్ క్లబ్ సభులూ పాల్గొన్నారు.



# చాప రొయ్యల పచ్చళ్ళ తయారీపై మత్స్యకారులకు అవగాహన సదస్సు

**పాలేరు మే 30 ప్రజా జ్యోతి** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్యకార మహిళలకు జరుగుతున్న విలువ ఆధారిత మత్స్య ఉత్పత్తులు, చేప రొయ్యల పచ్చడి తయారీ విధానము అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వ రోజు పాలేరు మత్స్య పరిశోధన కేంద్రంలో మత్స్యకారుల అవగాహన సదస్సులో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పీ. ప్రకాష్ మాట్లాడుతూ చైనా అమెరికా మొదలగు ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో చేపలతో తయారయ్యే విలువ ఆధారిత ఉత్పత్తులు చాలా తక్కువగా ఉత్పత్తి జరుగుతుందని, రాబోయే కాలంలో చేపల యొక్క విలువ ఆధారిత ఉత్పత్తులకు మరింత డిమాండ్ ఉంటుందని తెలిపారు. కావున తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మన మత్స్యకార మహిళలు ఈ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడంలో మరింత నైపుణ్యాన్ని అందిపుచ్చుకొని తమ తమ జీవితాల్లో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. టి. సునీల్ కుమార్ ఈసందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ ఇలాంటి ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ చాలా అరుదుగా ఉంటాయని తెలుపుతూ మీలాంటి మత్స్యకార మహిళలు తూచా తప్పకుండా ఈ ప్రోగ్రామ్స్ ను సద్వినియోగపరుచుకొని, ఒక గ్రూప్ గా ఏర్పడి చేపల పచ్చళ్ళు, రొయ్యల పచ్చళ్ళు విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి వేరే రాష్ట్రాలకు వేరే దేశాలకు ఒక బ్రాండ్ గా అమ్మేలా తయారు కావాలని ఆకాంక్షించారు. సిహెచ్. పూర్ణ చందర్ మాట్లాడుతు చేపలతో తయారయ్యే వివిధ రకాల విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి క్లుప్తంగా వివరించి క్షేత్రస్థాయిలో తెలంగాణ మత్స్యకార మహిళలకు వారి స్వహస్తాల చేత చేపల పచ్చడి, రొయ్యల పచ్చడి మరియు చేపల బిర్యాని మొదలగు చేపల విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయించారు.డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్



మాట్లాడుతూవిలువ ఆధారిత మత్స్య ఉత్పత్తులు, చేప మరియు రొయ్యల పచ్చడి తయారీ విధానము అను అంశంపై జరుగుతున్న ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను మన తెలంగాణ రాష్ట్ర మత్స్యకార మహిళలకు అందించటానికి మా శాస్త్రవేత్తలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా నైపుణ్యం గల శాస్త్రవేత్తలను మంచి నైపుణ్యం ఉన్న ప్రొఫెషనల్ వ్యక్తులను పిలిపించి ఒక ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ను తయారుచేసి మీకు ఈ శిక్షణను అందించడం జరుగుతోంది కావున మీరందరూ తూచా తప్పకుండా ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఎన్. లావణ్య మాట్లాడుతూ చేపలు రొయ్యల పచ్చళ్ళ తయారీలో ఉపయోగించే వివిధ రకాల ముడి పదార్థాలను గురించి వివరిస్తూ క్షేత్రస్థాయిలో మత్స్యకార మహిళల చేత కరివేపాకు – చేపల కారపు పొడి, పల్లీల – చేపల కారపు పొడి, చేపల పకోడీ మరియు చేపల సూపు మొదలగు విలువ ఆధారిత ఉత్పత్తులను వారి స్వ హస్తాలతో తయారు చేయించి చూపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, నిజాంబాద్, జగిత్యాల, సూర్యాపేట హైదరాబాద్, వికారాబాద్, జిల్లాల నుంచి సుమారు 30 మంది మత్స్యకార మహిళా లు పాల్గొన్నారు.

## మిస్సెస్ ఇండియా మహమ్మద్ పరహా ఆర్థిక సహాయం



**పాలేరు మే 30 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని మునిగేపల్లి గ్రామంలో మిస్సెస్ ఇండియా మహమ్మద్ వరాహ ఆధ్వర్యంలో పేదలకు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వస్తే పాతుర్తి పేరయ్య కుటుంబంలో 4గురు వికలాంగులు ఉన్నారు అని తెలుసుకున్న మిస్సెస్ ఇండియా మహమ్మద్ ఫర్హా వారి కుటుంబానికి 10,000రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అంతే కాకుండా ప్రతి నెల కూడా తన తరుపున ఆ కుటుంబానికి ఎంతో కొంత సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కుటుంబం గురించి తన దృష్టికి తీసుకొచ్చి వారికి తన ద్వారా సహాయం చేపించిన కోసూరి పద్మ నీ ముక్కా సుభాషిణి నీ మిస్సెస్ ఇండియా మహమ్మద్ ఫర్హా ప్రశంసించారు. ఇలాంటి మంచి కార్యక్ర మాలు చేసినందుకు మహమ్మద్ ఫర్హాకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కారేపల్లి లో విత్తన దుకాణాల తనిఖీ

- ఎస్ఐ రాజారాం



**కారేపల్లి,మే 29, ప్రజా జ్యోతి :**విత్తనాల విషయం లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్న సర్కార్ ఆదేశా లతో అధికారులు అప్రమత్తమయ్యారు. పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పడి శుక్రవారం మండల కేంద్రంలోని విత్తనాల దుకాణాలు, సీడ్స్ నిల్వ గోదాములు తనిఖీలు చేసారు.డిమాండ్ ఉన్న విత్తనాలు బ్లాక్ మార్కెటు తరలించడం సహా,నకిలీ విత్తనాలు రైతులకు అంటగడితే కఠినచర్యలు తీసుకుంటామని కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ లుదుకాణాదారులను హెచ్చరిస్తున్నారు.

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం

- కల్తీ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు
- లైసెన్స్ లేని వ్యాపారుల వివరాలను అధికారులకు తెలపండి
- మధిర ఏడీఏ స్వర్ణ విజయ చంద్ర




**బోనకల్,మే30,(ప్రజాజ్యోతి):**మండలంలో పలు విత్తన దుకాణాలను టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ చేశారు,ఈ తనిఖీలో మధిర ఏడీఏ స్వర్ణ విజయ చంద్ర, మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ తో పాటు బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్నతో విత్తన దుకాణదారుల లైసెన్సులు,విత్తనాల స్టాకును, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించడం జరిగింది,ఈ సందర్భంగా ఏడీఏ విజయ చంద్ర మాట్లాడుతు బిల్స్,ఇన్వాయిస్,సోర్స్ సర్టిఫికెట్,ఫామ్– సిలను పరిశీలించారు. ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హేచ్చరించారు.నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.వర్షాకాలం సమీపిస్తున తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలన్నారు.వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్లు వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు,కొనుగోలు సమయంలో బిల్లును తప్పనిసరిగా తీసుకోండి,బిల్లుపై డీలర్ మరియు రైతు సంతకాలు ఉండాలని తెలిపారు.బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాల్సిని,ఇది ఆధారంగా ఉపయోగపడుతుందన్నారు,స్థానిక పరిస్థితులకు అనుకూలమైన, మంచి దిగుబడి ఇచ్చే, మార్కెట్లో పేరు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే ఎంచుకోవాలని, లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద నుంచి కొనుగోలు చేయవద్దున్నారు,గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వలాన్నారు.గడ్డి మందు తట్టుకునే రకాలు అంటూ బీ.టీ.విత్తనాలు అమ్ముతున్న వారిని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వలని అన్నారు,ఇవి భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు తయారీ, విక్రయమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడా చట్ట పరంగా బాధ్యత వహించాల్సివుంటుందన్నారు,ఎవరైనా డబ్బు అడ్వాన్సుగా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయలని కోరారు.

## విద్యార్థులకు ప్రైవేట్ బడులు వద్దు... సర్కార్ బడులు ముద్దు



**పాలేరు మే 30 ప్రజా జ్యోతి** అర్హత కల్గిన ఉపాధ్యాయులు. నాణ్యమైన విద్యాబోధన.క్రమశిక్షణ. క్రీడా స్ఫూర్తి. అన్ని సౌకర్యాలు కల్గిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరు చేరాలని జీళ్ళచెరువు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిలాల్ తెలిపారు. అర్హత లేని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని, మీ భవిష్యత్ ను మార్చే శక్తిని నేర్పించే బాధ్యత మాదేనని హామి ఇచ్చారు. ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులతో విద్యాబోధన కల్గి ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయని జీళ్ళచెరువు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. శుక్రవారం జీళ్ళచెరువు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులతో కలిసి కొత్త బజార్, రామాలయం బజార్, యాదవుల బజార్, బొడ్రాయి బజార్ లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నవిద్యార్థులను,వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాలుగా ప్రయోజనాలు ఉన్నాయని, నాణ్యమైన ఉచిత విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆలోచించాలని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. పూర్వ విద్యార్థి పెండ్ర అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, విద్యార్థుల బాధ్యత ను తీసుకుంటామని హామి నిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ.విజయలక్ష్మి , జె.సేన్యా, కె.నాగశిరోమణి, స్వప్నశీల తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుండి 18 వరకు భూభారతి గ్రామసభలు

- రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి.
- మండల తాసిల్దార్ ఎస్ ,సంపత్ కుమార్.



**కారేపల్లి,మే 29, ప్రజా జ్యోతి :**సింగరేణి మండలంలో జూన్ నెల మూడో తారీకు నుంచి 18 వ తారీకు వరకు రెవిన్యూ గ్రామంలో భూభారతి గ్రామసభలు నిర్వహించబడనని సింగరేణి మండల ఎమ్మార్వో ఎస్ సంపత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ సర్కారు ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని,జూన్ 3 నుండి మండలంలో భూ భారతి చట్టం గురించి రెవెన్యూ సమావేశాలు ప్రారంభం కానున్నాయని మండల తాసిల్దార్ ఎస్ సంపత్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో మూడో తారీకు నుండి 18 తారీకు వరకు భూభారతి పై సమావేశాలు జరుగుతాయన్నారు.41 గ్రామపంచాయతీలో రెండు టీంలుగా ఏర్పడి, తాసిల్దార్,డిప్యూటీ తాసిల్దార్ సమక్షంలో నిర్వహిస్తారన్నారు. గిద్దవారిగూడెం, వెంకిటియ్య తండా,కోమట్లగూడెం,కొమ్ముగూ డెం, గాదెపాడు మాణిక్యారం,మట్ల గూడెం ఎర్రబోడు చీమలపాడు,నానునగర్ తండా,బోటీ తండా,గేట్ రేలకాయలపల్లి,జైత్రం తండా,రేలకాయలపల్లి, పాటిమీదగుంపు,బాజీమల్లయ్యగూడెం,తొడితలగడెం,టేకులగూడెం,చిన్న మడంపల్లి సీతారాంపురం, పోలంపల్లి,ఉసిరి కాలపల్లి,భాగ్యనగర్ తండా, గుట్ట కింద గుంపు గ్రామాలకు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణయ్య ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయని,మిగిలిన గ్రామాలైన సింగరేణి,విశ్వనాధపల్లి,భజ్యా తండ,సూర్య తండా అప్పాయి గూడెం,పేరేపల్లి,రావోజి తండా, కొత్త తండా,గుంపెల్ల గూడెం, మాదారం, మంగళ్ తండా, కొత్త కమలాపురం,పాత కమలాపురం, గేటు కారేపల్లి, గంగారం తండా,దుబ్బ తండా,రేగులగూడెంలోతాసిల్దార్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశాలతో ధరణి పోర్టల్ కారణంగా తలెత్తిన భూ వివాదాలను పరిష్కరించడం లక్ష్యంగా సమా వేశాలు జరుగుతాయని, రైతులు న్యాయస్థానాలకు వెళ్లకుండా, రెవెన్యూ కార్యాల యాల వద్దే తమ భూసంబంధిత సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో ఈ సమావేశాల్లో పాల్గొని తమ సమస్యలను నివృత్తి చేసుకోనీ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.

## రాబోవు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష



**కారేపల్లి,మే 29, ప్రజా జ్యోతి :**రాబోవు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత పై శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని బాజ మల్లయ్య గూడెం గ్రామపంచాయతీలో విపత్తు నివారణ కమిటీ సభ్యులతో మండల పంచాయతీ అభివృద్ధి అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ సమావేశ నిర్వహించారు.ఈ సమావేశంలో వర్షాకాలంలో రాబోవు సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలి, విపత్తు నిర్వహణలో తీసుకోవాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించారు.గ్రామస్థాయిలో ఆశ కార్యకర్తలు, వీఓలతో గ్రామ అభివృద్ధిలో పరిసరాల పరిశుభ్రతలో తమ పనితీరుపై అవగాహన కల్పించారు.అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో ఆర్డబ్ల్యుఓ లకు సంబంధించిన ఏడు రకాల రిజిస్టర్లు పరిశీలించారు.ప్రతి శుక్రవారం మంగళవారం ఫ్రైడే డ్రై డే ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్రావు,విపత్తు కమిటీ సభ్యులు,ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు,పంచాయతీ కార్యదర్శి, మల్టీపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు అశాస్త్రీయం

- ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా సర్దుబాటు ఉత్తర్వులు సవరించాలి:టియస్ యుటిఎఫ్



**బోనకల్,మే30,(ప్రజాజ్యోతి):**ప్రభుత్వం రాబోయే విద్యా సంవత్సరానికి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయుటకు విడుదల చేసిన ఉత్తర్వులు అశాస్త్రీయంగా ఉన్నాయని వీటిని ఉపసంహరించి సవరణ ఉత్తర్వులు జారీ చేసి సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ,జిల్లా నాయకులు సద్దాబాబుడిమాండ్ చేశారు.ప్రాథమిక పాఠశాలలను ఈ సర్దుబాటు ప్రక్రియ తీవ్రంగా దెబ్బతీస్తుందని,టీచర్లు లేక పిల్లల్లో విద్యా ప్రమాణాలు పడిపోతాయని తెలిపారు. 11 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు 60 మందికి కూడా ఇద్దరు టీచర్లతోనే బోధన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.వర్కుబుక్స్ ఉన్న నేపథ్యంలో 15 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఉండాలని వారు తెలియజేశారు.రేషనలైజేషన్ నిబంధనల జీవో 25ను సవరించాలని కోరారు. నమోదు పెంచి,విద్యాప్రమాణాలు పెంచాలని ఒకవైపు శిక్షణలు ఇస్తున్న ప్రభుత్వం,ఇలాంటి అశాస్త్రీయ సర్దుబాటు ఉత్తర్వులు ఇచ్చి విద్యారంగాన్ని ఏం చేయదలచుకున్నదని ప్రశ్నించారు.సంఘాలతో చర్చించి ఆమోద యోగ్యమైన సర్దుబాటు ఉత్తర్వులు వెలువరించాలని కోరారు.ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని సవరించాలని,50 మంది విద్యార్థులు ఉన్న చోట తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని, నర్సరీ,కేజీ తరగతులు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా బడిబాట పూర్తి అయిన తదుపరి విద్యార్థులు నమోదు పరిగణలోకి తీసుకోవాలని అన్నారు.గతంలో ఇచ్చిన హామీ మేరకు ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు పోస్టును కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు ఉపాధ్యక్షురాలు బి.సౌభాగ్య లక్ష్మి,పి.నరసింహారావు, కోశాధికారి జల్లా కోటయ్య, కే సురేష్, ఎన్ వెంకటేశ్వర్లు, ఉయ్యాల రామారావు,కె. నిర్మల అల్వాల నాగేందర్, నరేంద్ర సింహ,యు గంగాభవాని ఉన్నారు.

# వైరాలో ఘోర రోడ్డు ప్రమాదం

- *మున్సిపాలిటీ చెత్త వలన తప్పిన ప్రాణాపాయం





**వైరా ఆర్సీ ప్రజా జ్యోతి:** వైరా నుండి తల్లాడ జాతీయ రహదారిలో హై లెవెల్ వంతెన మీద శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది అయితే అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదు ఈ ప్రమాదంలో కారు వంతెన పైనుంచి వైరా నదిలో వైరా మున్సిపాలిటీ డంపు వేసిన చెత్త మీద పడటంతో ఆ కారులో ఐదుగురు ప్రాణాలతో బయటపడ్డారు ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ కు కారులోని వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. కొబ్బరి బోండాల లోడుతో వైరా వైపు వస్తున్న వ్యానును విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి నుంచి వైరా మండలం రెబ్బవరం గ్రామానికి వస్తున్న కారును వైరా వైపు నుంచి 20 యం యం ఐరన్ సువ్వల లోడుతో తల్లాడ వైపు వెళ్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది ముందుగా లారీ అతివేగంతో వంతెన ప్రారంభంలో వ్యాను ఢీకొనడంతో ఆ వ్యాను వంతెన గైడ్ రైల్స్ తగిలి వైరా నదిలో పడిపోకుండా రోడ్డుపై నిలిచిపోయింది ఆ తర్వాత లారీ కారు ను ఢీకొనడంతో కారు 50 అడుగుల లోతులో ఉన్న వైరా నదిలో పడింది ఆ తర్వాత ఆ లారీ కూడా వైరా నదిలో పల్టీ కొట్టింది అయితే లారీ ఢీకొన్న కారు వైరా నదిలో మున్సిపాలిటీ వారు డంపు వేసిన చెత్త పై పడటంతో కారులో ఐదుగురు ప్రాణాలతో బయటపడ్డారు కారు నుజ్జు నుజ్జు అయినా చెత్తలో కూరుకు పోవడంతో పల్టీలు కొట్టలేదు ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న మొగిలి శెట్టి కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి అదే విధంగా లారీ డ్రైవర్ క్యాబిన్ లో ఇరుకుపోవడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి అదే విధంగా లారీ డ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కు పోవడంతో తీవ్ర గాయాలయ్యాయి వ్యాను డ్రైవర్ కు కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు మొగిలిశెట్టి రాజశేఖర్ గీత వారి కుమార్తె కుమారుడు జోష్ణ తేజస్సులకు స్వల్ప గాయాలు అయ్యాయి రోడ్డు ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఎస్సై రామారావు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్నారు ఎస్సై పోలీస్ సిబ్బంది రెండు జెసిబిల సాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న వ్యాన్ పక్కకు తొలగించారు లారీలో ఇరుక్కున్న డ్రైవర్ తో పాటు కారులో ప్రయాణిస్తున్న కోటేశ్వరరావును 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించారు రోడ్డు ప్రమాదం వల్ల వైరా తల్లాడ జాతీయ రహదారి సుమారు కిలోమీటర్స్ ట్రాఫిక్ నిలిచిపోయింది ఎస్సై రామారావు ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఎస్ఐపి సంతోష్



**నెలకొండపల్లి, మే 30 ప్రజా జ్యోతి :** రైతులను నష్టపెట్టే నకిలీ విత్తనాలను దుకాణాల వికరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐపి సంతోష్ హెచ్చరించారు. మండల పరిధిలోని రైతులు తమకు కావాల్సిన ఎరువులను, విత్తనాలను గవర్నమెంట్ ఆమోదం కలిగిన షాపులలో మాత్రమే కొనుగోలు చేయాలి, అపరిచితులు గ్రామాల్లోకి వచ్చి తక్కువ రేట్ కి మంచి విత్తనాలు, ఎరువులు అంటూ అమ్ముతామని నమ్మించిన మోసపోవద్దు,విడిగా ఎవరైనా ఎరువులు, విత్తనాలు అమ్మినట్లయితే వారి వద్ద కొనుగోలు చేయరాదు, అలాంటి వారు ఎవరన్నా అమ్మినట్లయితే పోలీస్ వారికి సమాచారం తెలియజేయగలరు. షాపులో యందు తప్పనిసరిగా ఎరువులు మరియు విత్తనాలకు సంబంధించిన రికార్డ్సను కచ్చితంగా నమోదు చేయగలరు. ఎరువుల షాపులో యందు నాసిరకం ఎరువులు గాని, విత్తనాలు గాని రైతులకు అమ్మినట్లయితే వారిపై చట్టరీత్య చర్య తీసుకొబడును అని నేలకొండపల్లి ఎస్సై P. సంతోష్ తెలియజేశారు.

## బోనకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా తోటపల్లి స్వామి ఎన్నిక



**బోనకల్, మే 30,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో బోనకల్ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగా బోనకల్ గ్రామ స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన తోటపల్లి స్వామి గ్రామ శాఖ అధ్యక్షులుగా స్థానిక ఎస్టి కాలనీకి చెందిన బానోతు జ్వాలా గ్రామ శాఖ కార్యదర్శిగా గుగులోతు వేణుగోపాలం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు మాజీ అధ్యక్షులు మరీదు శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీపీ నాయక్, బండి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు,గాలి రాము యార్లగడ్డ శ్రీను అన్నపాక అరుణ్ అంతోటి అంజయ్య రాయల ప్రభావతి మంద రేఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టాలెంట్ స్కూల్ విద్యార్థులకు రిలయన్స్ ట్రెండ్స్ ప్రశంసా పత్రాలు

**సత్తుపల్లి మే30(ప్రజా జ్యోతి)**సత్తుపల్లి రిలయన్స్ ట్రెండ్స్ వారి ఆధ్వర్యంలో 10వ తరగతి ఫలితాల్లో సత్తుపల్లి డివిజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన టాలెంట్ స్కూల్ విద్యార్థులకు, 550 పైగా మార్కుల సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు మెరిట్ ప్రశంసా పత్రాలను, గోల్డ్ మెడల్స్ శుక్రవారం అందజేశారు. టాలెంట్ స్కూలుకు చెందిన చక్రపు సహస్ర, జలధాని తన్మయి శ్రీజ, వంట్ల సాయి తేజస్విని, షేక్ పర్వీన్, గరిగంటి ధనుష్ కుమార్, హేమ శ్రీ, ఆశ్రిత, సమీరా, లక్ష్మీ దుర్గ, పూజ అమృత, గీతంజలి లకు మెరిట్ ప్రశంసా పత్రాలు, గోల్డ్ మెడల్స్ అందజేశారు. రిలయన్స్ ట్రెండ్స్ మేనేజర్ కిరణ్ కుమార్, డిపార్ట్మెంట్ మేనేజర్ పాషా మాట్లాడుతూ నేటి విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విద్యలు చదవాలని, వారి యొక్క లక్ష్యాలు, కలలు అత్యున్నత శిఖరాలకు చేరాలని, విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహంతో వారి యొక్క సంకల్ప బలం కూడా తోడ్పడుతుందని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడం కోసం తమ వంతు సత్కారం చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ యాజమాన్యం, టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు,ట్రెండ్స్ మేనేజ్మెంట్ పాల్గొన్నారు.

